# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 304 | వరంగల్ | గురువారం, 10 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02






# సభా గౌరవాన్ని మంటగలపొద్దు

- స్పీకర్ పదవిని గౌరవించాలి
- అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి
- కాళోజీ స్ఫూర్తితో అన్యాయాన్ని ప్రశ్నించాలి
- వరంగల్ ఎంపీ డా.కావ్య

**పాలకుర్తి వాణి, వరంగల్ :** శాసనసభలో స్పీకర్ స్థాయిలో ఉన్న వ్యక్తిపై అనుచిత, అసభ్య పదజాలం ఉపయోగించడం ప్రజాస్వామ్య విలువలను దిగజార్చడమేనని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు 112వ జయంతిని పురస్కరించుకుని హనుమకొండలోని కాళోజీ విగ్రహానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాళోజీ సేవలను, సాహిత్య ప్రస్థానాన్ని స్మరించుకున్నారు.అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ స్పీకర్ ఏ కులం, ఏ మతానికి చెందిన వ్యక్తి అన్నది కాకుండా,ఆ కుర్చీని, రాజ్యాంగబద్ధమైన పదవిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందన్నారు. అనుచిత పదజాలం ఉపయోగించిన వారు తమ తప్పును తెలుసుకుని కూడా క్షమాపణ చెప్పేందుకు ముందుకు రాకపోవడం విచారకరమన్నారు.ప్రజాప్రతినిధులు హుందాగా వ్యవహరించాల్సిన అసెంబ్లీలో ఇలాంటి పదజాలానికి తావివ్వడం ఎవరూ హర్షించరని పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కేసీఆర్ ఇలాంటి భాషను గతంలో ఎప్పుడైనా ప్రోత్సహించారా? పార్లమెంట్లోగానీ, అసెంబ్లీలో గానీ ఇలాంటి పదజాలం వినడం జరిగిందా? అని ప్రశ్నించారు. తప్పు జరిగితే అంగీకరించి క్షమాపణ చెప్పడం నాయకత్వ లక్షణమని, దాంతో గౌరవం తగ్గదని వ్యాఖ్యానించారు. మహిళా పోలీసుల పట్ల అమర్యాదపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళా పోలీసు సిబ్బందితో వ్యవహరించే తీరుపైనా ఎంపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళా కానిస్టేబుల్ అయినా, ఉన్నతాధికారి అయినా ప్రతి మహిళను గౌరవించడం భారతీయ సంస్కృతిలో భాగమన్నారు. మహిళా పోలీసుల సమక్షంలో కేటీఆర్, హరీష్ రావు చొక్కాలు విప్పడం, ఆందోళన సమయంలో వ్యవహరించిన తీరు తీవ్రంగా అభ్యంతరకరమని పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు కేవలం కవి మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆవేదనకు, ఆకాంక్షలకు, పోరాట స్ఫూర్తికి ప్రతిరూపమని ఎంపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ ఛాహత్ బాజ్ పాయ్, ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర స్వామికి వెండి పడిగే సమర్పణం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహా స్వామి వారికి బుధవారం భక్తుడు మిశ్రమ వెండి నాగ పడిగేను సమర్పించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. మండల కేంద్రానికి చెందిన భక్తుడు అరూరి. రవి భార్గవి దంపతులు స్వామివారికి రూ. 38 వేల విలువైన 14 తులాల మిశ్రమ వెండి నాగ పడిగేను సమర్పించినట్లు తెలిపారు, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి. అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## సోమేశ్వర ఆలయంలో ఘనంగా చండి యాగం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవంలో భాగంగా బుధవారం స్వామివారికి లక్ష బిల్వర్చన, కుంకుమార్చన, తులసి అర్చన, చండీయాగం కార్యక్రమలు అత్యంత వైభోవో పేతంగా నిర్వహించారు. చండిక అమ్మవారి ఆలయంలో స్వామి వారి మాస కళ్యాణం అర్చకులు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, దేవగిరి సంతోష్, శ్యామ్, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తిలో సినిమా షూటింగ్‌ల హవా!

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గం సినీ చిత్రీకరణలకు వేదికగా మారుతోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో సినిమా షూటింగ్‌లు జరుగుతుండగా, తాజాగా పాలకుర్తి మండల కేంద్రంలోని తిరుమల సినిమా హాల్‌లో సినిమా చిత్రీకరణ కొనసాగుతోంది. కార్తీక్ రాజు, కాజల్ చౌదరి హీరో హీరోయిన్లుగా, గాలి కృష్ణ, శ్రీరామ కృష్ణ నిర్మాతలుగా, కెమెరామెన్ చరణ్, మహేష్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న “ప్రొడక్షన్ నెంబర్ 1” (తాత్కాలిక పేరు) సినిమా షూటింగ్‌లో భాగంగా స్థానిక తిరుమల సినిమా హాల్‌లో సన్నివేశాలను చిత్రీకరించారు. వేటగాడు సినిమా చూసేందుకు వచ్చిన ప్రేక్షకుల మధ్య హీరో, హీరోయిన్ల మధ్య జరిగే సంభాషణ సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ షూటింగ్‌లో సినిమా మేనేజర్ సుబ్బారావు, ప్రొడక్షన్ మేనేజర్ మేడారపు సుధాకర్, సహాయకులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దేవిశ్రీ ప్రసాద్ హీరోగా నటిస్తున్న “ఎల్లమ్మ” సినిమా షూటింగ్ కూడా పాలకుర్తి నియోజకవర్గంలో ప్రారంభం కానుంది. మరో రెండు రోజుల్లో సినిమా చిత్రీకరణ ప్రారంభం కానున్న నేపథ్యంలో కొండాపురం, కోలనపల్లి గుట్టలు, పర్వతగిరి ప్రాంతాల్లోని లొకేషన్లను దర్శకుడు బలగం వేణు, ఆర్ట్ డైరెక్టర్ రామాంజనేయులు, ప్రొడక్షన్ మేనేజర్ మేడారపు సుధాకర్ మరోసారి పరిశీలించారు. అనంతరం సెట్ వర్క్‌ను ప్రారంభించారు. పాలకుర్తి ప్రాంతంలో అద్భుతమైన సహజ లొకేషన్లు ఉన్నాయి. భవిష్యత్తులో ఈ ప్రాంతం మరింతగా సినిమా షూటింగ్ స్పాట్‌గా మారే అవకాశం ఉంది అని ప్రొడక్షన్ మేనేజర్ మేడారపు సుధాకర్ తెలిపారు.





## సినిమా షూటింగ్‌కు రమ్మన్నారు.. డబ్బులు ఇవ్వలేదు..

- నిరాశతో వెళ్లిపోయిన స్థానిక ప్రజానికం

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి మండల కేంద్రంలోని తిరుమల సినిమా హాల్‌లో సినిమా చిత్రీకరణ చేసే క్రమంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించారు. వచ్చిన వాళ్లకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం 200 రూపాయలు ఇస్తామని చెప్పడంతో చుట్టుపక్కల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సినిమా థియేటర్లో ఉన్నవారు సాయంత్రం కాగానే కొంతమందికి డబ్బులు ఇవ్వకుండా నిర్వాహకులు చేతులు దులుపుకున్నారు. దీంతో పలువురు నిరాశతో వెళ్లిపోయారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సినిమా థియేటర్లో షూటింగ్ జరుగుతున్న సేపు తీసుకువచ్చిన ప్రజలు వేచి ఉండి, తీర సాయంత్రం వరకు డబ్బులు ఇచ్చే సమయంలో కొంత మందికి ఇవ్వకుండా చేతులతో దులుపుకున్నారు.

# నల్ల బ్యాడ్జీలతో బీజేపీ నాయకులు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా పాలకుర్తి మండల అధ్యక్షుడు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయంలో డిటి దేవకు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.15000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చల గాటం ఆడుతున్నారని అన్నారు.ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా విద్యార్థులు గత 12 ఏళ్ల గా తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని తెలిపారు. ఉన్నత చదువులు మధ్యలోనే ఆపేసి ఎటు కాకుండా మిగిలి పోతున్నారని అన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చెయ్యాలని,నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపి,స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కడుదుల నిరంజన్ మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, పూజారి మహేష్, మండల నాయకులు వేమునూరి శ్రీనివాస్, చల్ల వినయ్, బెల్లి సతీష్ తదితరులు పాలుగోన్నారు.



# నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, వరంగల్ :** చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు. సెప్టెంబర్ 14 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆలయంలోని రుద్రేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఎంపీకి వేద ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో డి. అనిల్ కుమార్, ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ అవధాని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగామ పట్టణ రేషన్ డీలర్స్ అధ్యక్షుడిగా ధర్మపురి రామాచారి

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ పట్టణ రేషన్ డీలర్ల ఎన్నికలు సంఘం నాయకుడు ఊటుకూరు మురళీధర్ రావు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. డీలర్లు కలసి పట్టణ అధ్యక్షుడిగా డీలర్ ధర్మపురి రామాచారి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా మ్. ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా బోట్ల సుమతి, కోశాధికారిగా శ్రీలత, సహాయ కార్యదర్శిగా దాసి స్వరూప, వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులుగా చెంచారపు బుచ్చి రెడ్డిని ఎన్నుకున్నారు. సలహా ధారులుగా ఆకుల బాలనిలా వెంకటేశ్వర్లు ని ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి పట్టణ డీలర్లు హాజరై ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందించారు.





# శాఖా గ్రంథాలయంలో కాళోజీ జయంతి వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ ప్రజల గొంతుక, ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకొని జనగాం జిల్లా పాలకుర్తి గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు . తెలంగాణ భాషా సాహిత్య వికాసానికి, ప్రజా చైతన్యానికి కాళోజీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు



# మండపాల వద్ద విద్యుత్ భద్రతా నియమాలు పాటించాలి : డీఈ సారయ్య

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ బుధవారం మునిసిపల్ పట్టణ పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఏడిఈ పాల్వాయి,రణధీర్ రెడ్డితో కలిసి పర్యవేక్షించిన ఎన్పిడిసీఎల్ డిఈ ఆపరేషన్ ఘనపూర్ బి.సారయ్య. ఈసందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులతో విద్యుత్ భద్రతా చర్యలు,విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటు,వైరింగ్ ఇతర భద్రతా జాగ్రత్తలు గురించి చర్చించారు.మండపాల వద్ద ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు,షార్ట్ సర్క్యూట్ లు లేదా ఇతర అవాంఛనీయ ఘటణలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను నిర్వాహకులకు వివరించారు.ఈకార్యక్రమంలో ఏఈలు శ్వేత,పి.శంకర్,శివ కుమార్, విద్యుత్ గుత్తేదార్ చల్లా రఘురెడ్డి,లైన్ ఇన్స్పెక్టర్ పెద్దిరెడ్డి,యాదగిరి,లైన్మెన్ సుధాకర్,శ్రీధర్,ఏఎల్ఎం వెంకటేష్, నాగరాజు,సురేష్,అశోక్,మండపాల నిర్వాహక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ‘సిద్ధార్థ’లో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని స్థానిక సిద్ధార్థ పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని( కాళోజి నారాయణరావు జయంతి)ని పురస్కరించుకొని విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత వైభవంగా వేడుకలను నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా పాఠశాల ప్రాంగణాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జక్కుల రవీందర్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" నా గొడవ" ద్వారా ప్రజల గొంతుకగా నిలిచిన కాళోజీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని తెలంగాణ యాస , భాషల్లో ఉన్న తీయదనాన్ని, గొప్పతనాన్ని నేటితరం విద్యార్థులు కాపాడుకోవాలని, మాతృభాషను గౌరవించడం మన బాధ్యత కాళోజి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మాతృభాషను గౌరవిస్తూ సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళ, దామోదర్, సౌమ్య ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341